W W W.EPAPER.MAHADAILY.COM
మహా పత్రిక
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
25-9-2025



07

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు టేకులపల్లి బోడు ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు.





# సింగరేణి కార్మికులకు సీఎం రేవంత్‌రెడ్డి శుభవార్త


## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు దసరా బోనస్

### ఎమ్మెల్యే రాగమయి ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పూలాభిషేకం

సింగరేణి లాభాలలో కాంట్రాక్ట్ కార్మికులకు దసరా బోనస్ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పూలాభిషేకం కార్యక్రమాన్ని స్థానిక మహాలక్ష్మి (ఓ.బీ వర్క్) కార్యాలయం లో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయకుమార్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సింగరేణి కాంటాక్ట్ కార్మికులతో కలిసి పూలు వెదజల్లుతూ ధన్యవాదాలు తెలిపారు.

సత్తుపల్లి, మహా

03



04

1258 మంది సింగరేణి బదిలీ వర్కర్లను

## జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ

సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా చేరి భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ లో పనిచేస్తూ 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరిం చేందుకు వీలుగా సింగరేణి యాజ మాన్యం బుధవారం ఉత్తర్వులు విడు దల చేసింది. ఈ మేరకు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.



06

## గబ్బు.. జబ్బు..!

గబ్బు పోదు.. జబ్బు తగ్గదు ఉన్నట్లుగా.. వాతావరణం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పలు వార్డుల్లో నెలకొందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటు కార్పొరేషన్ వార్డుల్లో అటు సింగరేణి కార్మిక వాడల్లో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఈ చెత్తకుప్పలతో పాటుగా మురుగునీరు కూడా నిల్వ ఉండడంతో దోమలు విజృంభించడంతో ప్రజలు కలవర పడుతున్నారు.

# ఆకస్మిక పోలీస్ కార్డాన్ సెర్చ్

## మణుగూరులో భారీగా మోటార్ బైక్ లు, మద్యం, గుట్కా స్వాధీనం..





**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలోని చేపల మార్కెట్ పరిసరాల్లో ఆకస్మికంగా కార్డాన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో 43 ద్విచక్రవాహనాలు, 4 ఆటోలు స్వాధీనం చేసుకోవడంతోపాటు బెల్ట్‌షాపుల్లో మద్యం, గుట్కా ప్యాకెట్లు పెద్ద మొత్తంలో పట్టుబడ్డాయి. డీఎస్పీ రవీందర్ రెడ్డి సూచనలతో సీఐ నాగబాబు, ఎస్ఐ రంజిత్ నేతృత్వంలో పోలీసులు ఇంటింటి తనిఖీలు, వాహనాల తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తులను ఆపి విచారించి, వారి వివరాలు సేకరించారు. ఈ తనిఖీల్లో మణుగూరు పోలీసు సిబ్బందితో పాటు పినపాక మండలం ఇ బయ్యారం ఎస్ఐ సురేష్, స్థానిక పోలీస్ సిబ్బంది, ప్రత్యేక పోలీసులు బృందం పాల్గొన్నారు. పోలీసుల చర్యతో ఈ ప్రాంతంలో కలకలం రేగింది. ఈ సందర్భంగా అక్రమ రవాణా, బెల్ట్ షాపులపై మరింత కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. కాంట్రాక్ట్ కమ్యూనిటీ ప్రోగ్రాం అంటే పోలీస్ ప్రజలతో మమేకం అవడమని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి అన్నారు. చాపల మార్కెట్ ఏరియాలో కార్డాన్ సెర్చ్ అనంతరం ఆ ప్రాంత వాసులతో మాట్లాడారు. పారిశ్రామిక ప్రాంతమైన మణుగూరులో రకరకాల వ్యక్తులు వలస వస్తుంటారని .. నివాసాలు అద్దెకు ఇచ్చేటప్పుడు వారి గుర్తింపు కార్డులు తప్పనిసరిగా చూపించిన వారికే ఇల్లు అద్దెకు ఇవ్వాలని సూచించారు. మీ చుట్టూ ప్రక్కల హుందాతనంగా ఉంటూ మిమ్మల్ని మోసం చేస్తారు. మీ ప్రాంతంలో అనుమానాస్పదమైన వ్యక్తులు తారసపడితే పోలీసులకు సమాచారం ఇవ్వండి. యువత గంజాయికు బానిస కావద్దని, యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దని డి.ఎస్.పి రవీందర్ రెడ్డి సూచించారు.

## మణుగూరు పిహెచ్ సీలో స్వస్తి నారీ కార్యక్రమం

### 130 మందికి వైద్య సేవలు



**మణుగూరు, మహా :** మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం స్వస్తి నారీ – శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ ఫిజీషియన్ విభాగంలో 130 మందికి వైద్య పరీక్షలు చేశారు. షుగర్, బీపీ వంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. సత్యనారి కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సైదులు కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఐఎల్ఆర్, ఫార్మసీ, ల్యాబ్ రికార్డులు పరిశీలించారు. వాక్సిన్ భద్రత, మందుల వివరాలు, రక్తపరీక్షా నివేదికలను సమీక్షించారు. అన్ని కార్యక్రమాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. కేంద్రం పనితీరుపై సమీక్ష నిర్వహించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చైతన్య, జనరల్ ఫిజీషియన్లు డాక్టర్ సాయి మోహన్, డాక్టర్ నిశాంత్ రావు, డాక్టర్ సునీల్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు మర్చిపోయారు ప్రజలను మోసం చేస్తున్నారు



**బూర్గంపహాడ్ మహా:** తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు అనేక అబద్ధ హామీలు ఇచ్చి గెలిచి తరువాత నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తూ ప్రజలని మోసం చేస్తూ మరొకసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో మోసం చేయటానికి ప్రజల ముందుకు వస్తున్నారని చుక్కపల్లి బాలాజీ ఒక ప్రకటనలో తెలియ చేసారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కేంద్ర ప్రభుత్వంపై నిందలు వేయటం సరికాదు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వందరోజులు పని దినాలు కల్పించి వారికి డబ్బులు చెల్లిస్తున్నారు.కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ డబ్బులు వేరే వాటికి వాడుకొని ఇప్పుడు కూలి రైతులకు డబ్బులు ఇవ్వకుండా ప్రజలకు అబద్ధపు మాటలు చెబుతున్నారు దయచేసి గమనించగలరు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం గొప్పలు చెప్పుకునే ఇప్పుడు ఇస్తున్న సన్నబియ్యం పూర్తిగా ఒక మనిషికి ఐదు కేజీలు బియ్యం ఇచ్చేది కేంద్ర ప్రభుత్వం ఒక కేజీ బియ్యం మాత్రమే ఇచ్చేది రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన ద్వారా ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చే నిధుల వాటాలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉంది అని గుర్తు చేస్తూ పూర్తిగా మండల పరిధిలో ఉన్న నిరుపేద నిరుపేద కుటుంబాలకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కూడా రెండు పడకల ఇల్లు ఇవ్వాలని కోరుతున్నాం అదేవిధంగా ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన రైతు కూలీలకు 12,000 రూపాయలు వెంటనే చెల్లించాలని కోరుతున్నాం మహిళలకు మీరు ఇచ్చిన హామీల్లో భాగంగా 2500 రూపాయలు వెంటనే చెల్లించాలి చాలామందికి గ్యాస్ సబ్సిడీ పడటం లేదు అనేకమందికి ఫ్రీ కరెంట్ రావడం లేదు దయచేసి దీనిపై శ్రద్ధ పెట్టగలరు కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే గారు మండల పరిధిలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది దయచేసి త్వరగా రోడ్లు నిర్మాణం చేపట్టగలరు పారిశుద్ధి విషయంలో అధ్వాన పరిస్థితి గతంలో ఎన్నడలేని విధంగా గ్రామాలలో మొత్తం డంపింగ్ యార్డ్ లా మారిన పరిస్థితి సైడ్ కాలవలు లేవు దోమలు నివారణకు చర్యలు లేవు గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని అని ప్రభుత్వాన్ని ఎండ కట్టారు

## నేడు మల్లేపల్లిలో పాదయాత్రను జయప్రదం చేయండి



**కూసుమంచి, మహా:** మండలంలోని మల్లేపల్లి గ్రామంలో నెలకొన్ని ఉన్న ప్రజా సమస్యలపై, గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్య, డ్రైనేజీల సమస్య, మంచినీటి సమస్య సిసి రోడ్ల నిర్మాణం తదితర సమస్యల పరిష్కారానికి నేడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మల్లేపల్లి గ్రామం నుండి ఉదయం 8 గంటలకు ప్రారంభమై మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర జరుగుతుందని, ఈ కార్యక్రమానికి సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, జిల్లా నాయకులు మల్లెల సన్మతరావు, మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## మణుగూరులో పోషణ మాసం

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో పోషణ మాసంలో భాగంగా బుధవారం మణుగూరు–4, మణుగూరు–1 అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగం గా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ జి. సుశీల ఆధ్వర్యంలో 0 నుండి 3 సంవత్సరాల పిల్లలకు అవసరమైన వివిధ దశల్లో తీసుకోవ లసిన పోషకాహారం, వారి అభివృద్ధిలో ఆహారపు ప్రాముఖ్యత గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కె సుజాత, ఈ భద్రమ్మ, టీ కస్తూరి స్థానిక గ్రామస్తులు, తల్లులు పెద్ద సంఖ్యలో హాజరై పోషకాహారం అవసరంపై అవగాహన పొందారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు దసరా బోనస్

## ఎమ్మెల్యే రాగమయి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పూలాభిషేకం





**సత్తుపల్లి, సెప్టెంబర్ 24:మహా:** సింగరేణి లాభాలలో కాంట్రాక్ట్ కార్మికులకు దసరా బోనస్ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పూలాభిషేకం కార్యక్రమాన్ని స్థానిక మహాలక్ష్మి (ఓ.బీ వర్క్) కార్యాలయంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సింగరేణి కాంటాక్ట్ కార్మికులతో కలిసి పూలు వెదజల్లుతూ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాగమయి మాట్లాడు తూ ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో ప్రభుత్వ ఉద్యోగులకు మినహా కాంట్రాక్ట్ కార్మికులకు గుర్తింపు శూన్యం అని, చేసిన శ్రమకు అరకొర వేతనం మినహా సంస్థ అందించే ఎటువంటి లబ్ధికి కాంట్రాక్ట్ కార్మికులు నోచుకోలేదని ఎమ్మెల్యే అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి లాభాల వాటాలో మొదటి విడత 5000 రూపాయలు,రెండో విడత 5500 రూపాయలు దసరా బోనస్ గా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎం.పీ రామ సహాయం రఘురామిరెడ్డి, రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి లకు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. కిష్టారం ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు, అధిక సంఖ్యలో కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.



## మణుగూరు సబ్‌డివిజన్‌లో ట్రైని ఐఏఎస్ పర్యటన

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్ లో ట్రైని ఐఏఎస్ అధికారి సౌరబ్ శర్మ (అసిస్టెంట్ కలెక్టర్-ట్రైనీ) బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న సివిల్ పనులను పరిశీలించారు. నూతన భవనాల నిర్మాణాలు, దివ్యాంగుల మరుగుదొడ్ల ఏర్పాట్లు, భవిత కేంద్రాల మరమ్మత్తులు, కేజీబీవీలలో జరుగుతున్న మరమ్మత్తులు, పీఎం ఎస్ హెచ్ఆర్ఐ పాఠశాలల్లో ల్యాబొరేటరీల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. పనులు నాణ్యతగా ఉండాలని, ఎస్టిమేట్లు, డిజైన్ ప్రకారం నిర్మాణాలు జరగాలని ఇంజినీర్లకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ వైకె సైదులు, డీఇ నాగేశ్వర చారి, ఏఇ సత్య శ్రీనివాస్, మండల విద్యాధికారులు వీరాస్వామి, నాగయ్య, ఐఇఆర్పీ లు జాన్సీ, నాగశ్రీ, అంబికా తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు భవిష్యత్తుపై రౌండ్ టేబుల్

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏరియా భవిష్యత్తు కార్యాచరణ పై ఐ ఎఫ్ టి యు నేత ఎం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పట్టణంలోని స్నేహ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు కార్మిక సంఘాల నేతలు ప్రజా సంఘాల సభ్యులు మేధావులు పాల్గొన్నారు. ఇటీవల సింగరేణి సి అండ్ ఎండి బలరాం బొగ్గు గనులపై మణుగూరు భవిష్యత్తుపై చేసిన ప్రకటన మేరకు సమావేశంలో చర్చించారు. సిఎండి బలరాం మణుగూరులో ఐదు సంవత్సరాల కాల పరిమితి వరకే బొగ్గు నిల్వలు ఉన్నాయని ఆ తర్వాత గనులు మూతపడనున్నట్లు పేర్కొనడం ప్రజల్లో ఆందోళన కలిగించిందన్నారు. 1974 సంవత్సరంలో పీకే-1 భూగర్భ గనితో మణుగూరు ఏరియాలో ప్రారంభమైన సింగరేణి బొగ్గు వెలికితీత పనులు అంచలంచలుగా వివిధ గనుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. బొగ్గు ఉత్పత్తిలోనే ప్రథమ స్థానంలో ఉన్న మణుగూరు ఏరియా ప్రస్తుతం ముగింపు దశలో ఉందనడం బాధాకరమన్నారు. మణుగూరు ఏరియాలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు కోసం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలపై పోరాడేందుకు ఐక్యంగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి నూతన గనుల ఏర్పాటుకు రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మేధావులు సామాజిక కార్యకర్తలు ఐక్యంగా తోడ్పాటును అందిస్తామని, అవసరమైతే ఎలాంటి పోరాటాల కైనా సిద్ధమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు నాజర్ పాషా, దుర్గాల సుధాకర్, పాయం శ్రీనివాస్, సర్వర్, ఎడారి రమేష్, మంగి వీరయ్య, జీవి, రంజిత్, సీతారాములు, బత్తుల వెంకటేశ్వర్లు, సాధన పల్లి రవి, నాగార్జున, హుస్సేన్, ఆదిలక్ష్మి, రాపర్తి లక్ష్మి వెంకట్ రెడ్డి, బోసు, ప్రణయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# సింధు వైద్యానికి ఎన్ఆర్ఐ అభిషేక్ అర్థిక సహాయం

**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం ధర్మతండాకు చెందిన జర్పుల సింధు వైద్యానికి ఎన్ఆర్ఐ అభిషేక్ రూ.50వేల అర్థిక సహాయం అందించిడు. బుధవారం ధర్మతండాకు చెందిన సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లాలూ ప్రసాద్, అభిషేక్ తో మాట్లాడి ధర్మతండాకు చేరుకుని, సింధును పరామర్శించారు. తన యూట్యూబ్ ఛానల్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. సింధు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని కోరారు. ఆపదలో ఉన్నవాళ్ళకు మా సహాయం ఎప్పటికి వుంటదని భరోసా ఇచ్చిన అభిషేక్, మిత్ర బృందం కు ధర్మతండా గ్రామస్థులు, సింధు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాలు ప్రసాద్, వెంకట్, నారాయణ, భద్రు, తారచంద్, సునీల్, పుల్ సింగ్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి ముక్తార్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** కార్పొరేట్ శక్తులు పెట్టు బడి దారులు యాజమాన్యాలు కార్మిక వర్గంపై సాగిస్తున్న శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత ముక్తార్ పాషా 40 ఏండ్ల పాటు ఎన్నో పోరాటాలను నిర్వహించాడని అలాంటి వ్యక్తిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. పాషా 5వ వర్ధంతి సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సంతాప సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా కోశాధి కారి మోత్కూరి మల్లికార్జున్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్య క్షులు జే.సీతారామయ్య, పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ మాట్లాడుతూ దివంగత పాషా నిజాయితీ ఆదర్శం కార్మిక వర్గానికి అంకితమై సాగించిన రాజీలేని పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని వారు పిలుపు నిచ్చారు. బొగ్గుగని కార్మికుల వేతన ఒప్పందాలు కోయగూడెం ప్రైవేటీకరణ వ్యతిరేక ఉద్యమంలో పాషా కీలక పాత్ర పోషించాడని సింగరేణిలో పనిచేస్తున్న 35 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చట్టబద్ధ హక్కులకై మిలిటెంటు పోరాటాలు నిరవధిక సమ్మెలు నిర్వహించి విజయం సాధించాడని అన్నారు. ఈ సభలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షులు ప్రముఖన్యాయవాది సింగు ఉపేందర్ రావు, ఐఎఫ్ టియు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.సంజీవ్, జిల్లా నాయకులు గౌని నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు అలీముద్దిన్, ఎల్.మారుతీరావు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాజేశ్వరి, శారద, ఫిరోజ్, వినోద్, మురళి తదితరులు పాల్గొన్నారు.



## పాలేరు డివిజన్ మహాసభలను
# జయప్రదం చేయండి

**కూసుమంచి, మహా:** వచ్చేనెల 6న జరిగే తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో జరిగిన తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ సమావేశం గుడవర్తి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతాంగ సమస్యలపై నిత్యం పోరాటాలు నిర్వహిస్తున్న తెలంగాణ రైతు సంఘం, రైతుల కోసం, వ్యవసాయం, సాగునీరు, విత్తనాలు, ఎరువులు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, గిట్టుబాటు ధర, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై అనేక రైతాంగ పోరాటలు నిర్వహించిందని, ఈ సందర్భంగా గుర్తు చేశారు. వచ్చే నెల6న మండల కేంద్రంలోని ఎస్సార్ ఫంక్షన్ హాల్లో సుమారు 500 మంది రైతులతో పాలేరు డివిజన్ మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు రాజకీయ లకు అతీతంగా రైతులందరూ హాజరై మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బిక్కసాని గంగాధర్, యడవల్లి రమణారెడ్డి, నేలకొండపల్లి రైతు సంఘం అధ్యక్ష రచ్చ నరసింహారావు, అధ్యక్ష కార్యదర్శిలు తోట పెద్ద వెంకటరెడ్డి, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, రైతు సంఘం తిరుమలాయపాలెం మండల అధ్యక్ష కార్యదర్శి లు తుళ్లూరి నాగేశ్వరావు, రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మంతరావు పోరాడి సుదర్శన్ రెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తోటకూరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# 1258 మంది సింగరేణి బదిలీ వర్కర్లను
# జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ

## సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఉత్తర్వుల విడుదల

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా చేరి భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ లో పనిచేస్తూ 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరించేందుకు వీలుగా సింగరేణి యాజమాన్యం బుధవారం ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మేరకు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2024 డిసెంబర్ 31, అంతకు ముందు తమ సంవత్సరకాలం సర్వీసు చేసిన వారిని భూగర్భ గనుల్లో అయితే 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనుల్లో లేదా సర్ఫేస్ లో అయితే 240 మస్టర్లు పూర్తి చేసి ఉన్న బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరించడానికి యాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు. ఈ క్రమబద్ధీకరణ విషయమై సింగరేణి సిఎండగా తాను, సింగరేణి డైరెక్టర్(పా)గౌతమ్ పొట్రులతో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరిపిన చర్చల అనంతరం యాజమాన్యం ఈ సానుకూల



నిర్ణయం తీసుకుందన్నారు. రామగుండం-2 ఏరియాలో 303 మంది బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరణ చేశారు. అలాగే భూపాలపల్లి ఏరియాలో 250 మందికి, శ్రీరాంపూర్ ఏరియాలో 241 మందికి, రామగుండం-3 అడ్రియాల ఏరియాలలో 167 మందికి, రామగుండం-1లో 156 మందికి, మందమర్రిలో 64 మందికి, కార్పోరేట్ లో 21 మందికి, కొత్తగూడెం ఏరియాలో 20 మందికి, మణుగూరు ఏరియాలో 19 మందికి, బెల్లంపల్లి ఏరియాలో 11 మందికి, ఇల్లందు ఏరియాలో ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరించే ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.

# మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్... సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

**జూలూరుపాడు, సెప్టెంబర్ 24, (మహా):** మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ విస్తృతంగా పర్యటించారు. మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసి బుధవారం ప్రారంభించారు. అనంతారం, వినోబానగర్, రామచంద్రపురం, గుండెపుడి గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అదే విధంగా సూరారం, కొత్తూరు, గుండ్లరేవు గ్రామాలలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలను రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. మండల కేంద్రం నుండి పాపకొల్లు వరకు బిటి డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సూరారం గ్రామంలో మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి






సహాయనిధి లబ్ధిదారులకు పార్టీ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, లేళ్ళ వెంకటరెడ్డి, మంగీలాల్ నాయక్, ఎంపీడీఓ తాళ్లూరి రవి, తహసిల్దార్ టి శ్రీనివాస్, ఎంపీఓ తులసిరాం, ఆర్ అండ్ బి ఏఈ గణేష్, మధుసూదనరావు, ప్రియాంక తోపాటు, పలు శాఖల అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం సంపత్ నగర్ పరిధిలోని ఇసుక వాగులను పరిశీలించిన టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ బోడు ఎస్సై పి. శ్రీనివాస్ రెడ్డి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ఎవరైనా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పని స్పష్టం చేశారు కొన్ని రోజులుగా ఇసుక అక్రమార్కుల పాలిట వరంగా మారింది రాత్రి పగలు తేడా లేకుండా వాగు వంకలను తోడేసిన ఇసుకసురులు ఇకపై ఈ చర్యలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని సంబంధిత వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బదిలీ కార్మికులను.. జనరల్ అసిస్టెంట్లుగా క్రమబద్ధీకరణ..



**మణుగూరు, మహా:** ఐఎన్టియుసి కృషి ఫలితంగానే సింగరేణి సంస్థలో బదిలీ వర్కర్లుగా పనిచేస్తూ 240, 190 మస్టర్లు పూర్తి చేసిన 258 మంది కార్మికులను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరించేందుకు యాజమాన్యం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిందని మణుగూరు ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2024 డిసెంబర్ 31 లేదా అంతకు ముందు సర్వీసు పూర్తి చేసినవారిలో భూగర్భ గనుల్లో 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ లేదా సర్ఫేస్ గనుల్లో 240 మస్టర్లు పూర్తి చేసినవారిని ఈ క్రమబద్ధీకరణలో చేర్చారన్నారు. ఈ నిర్ణయం వెనుక ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి జనరల్ జనక్ ప్రసాద్ కృషి ప్రధానమని, కార్మికుల పట్ల చిత్తశుద్ధి ఉంటే ఏదైనా సాధించవచ్చన్న దానికి ఉదాహరణగా బదిలీ వర్కర్ల క్రమబద్ధీకరణ నిలిచిందని పేర్కొన్నారు. సింగరేణి సీఎండీ ఎన్ బలరాం, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రులను అనేకసార్లు కలిసి ఒత్తిడి చేయడంతో ఈ ఉత్తర్వులు వెలువడినట్లు తెలిపారు. కార్యక్రమంలో మణుగూరు బ్రాంచ్ నాయకులు గట్టయ్య యాదవ్, అబ్దుల్ రావుఫ్, సురపాక రాములు, ఎం శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతిపత్రం



**చింతకాని,మహా:** ఇటీవల అకాల వర్షాలతో చింతకాని మండల పరిధిలోని నాగిలి గొండ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం చాట్ల మరియదాసు ఇల్లు పూర్తిగా దెబ్బతినడం తో మరియదాసు కి ఇల్లు లేకపోవడంతో వారిని బిఆర్ఎస్ నాయకులు కలిసి వారికి ధైర్యాన్ని ఇచ్చి వెంటనే చింతకాని తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంకెన రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి ఎవరైతే అర్హులు ఉన్నారో ఇందిరమ్మ ఇళ్ళకి అర్హులను గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేయాలని తాసిల్దార్ బాబ్జీ ప్రసాద్ ను కోరారు. టిఆర్ఎస్ మండల కమిటీ నాయకులు గురుజాల హనుమంతరావు,వెంకటరామయ్,చాట్ల సురేష్,చాట్ల భగవాన్ మరియు తదితరులు పాల్గొన్నారు.ఆ ఇంటిని వారి కుటుంబాన్ని బి ఆర్ ఎస్ నాయకులు గద్దం శ్రీనివాస్ సందర్శించారు.

# వైద్యశాల నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలి

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ పర్యటనలో భాగంగా పినపాక నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు మండల కేంద్రంలోని నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాల ను బుధవారం పరిశీలించారు. నిర్మాణ పనులు నత్తనడుకన సాగుతున్నాయని వేగంగా చేపట్టాలని డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేయాలని చరవాణి ద్వారా ఆర్ అండ్ బి శాఖ ఈఈని ఆదేశించారు. మండల పరిధిలోని బూర్గంపహాడ్ నుండి సారపాక, బూర్గంపహాడ్ నుండి మోరంపల్లి దగ్గర కిన్నెరసాని బ్రిడ్జి వరకు, బూర్గంపహాడ్ నుండి తెలంగాణ సరిహద్దు కుక్కునూరు రోడ్డు,సారపాక నుంచి మొండి కుంట వరకు త్వరగా మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలో రోగులను సరియైన వైద్యం అందు తుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు పెట్టే భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, హాస్పిటల్ సూపరింటెంట్ డాక్టర్ ముక్కంటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షులు,భజన సతీష్ కుమార్, దుద్దుకూరి కృష్ణ,మంద నాగరాజు, బర్ల నాగమణి, దాసరి సాంబయ్య, చిప్ప రాజు, గుండె వెంకన్న, నాగ మురళి, శనగ కిషోర్, కైపు శ్రీనివాస్ రెడ్డి,చల్ల వెంకట నారాయణ, దుద్దుకూరి రమేష్, చిర్ర నాని, దేగల భద్ర, పెరుమాళ్ళ రాంబాబు, కేసుపాక సీతారాం, పవన్, కేసుపాక రాజు, పుట్టి లక్ష్మినారాయణ, పోలుకొండ ప్రభాకర్, సత్తిపాండు, నరేష్, సాధనల నాగేశ్వరావు, పుట్టి ప్రసాద్,దేగల తిరుమల రావు, లక్ష్మణ్, గొల్లపూడి సత్యనారాయణ, గొనెల ప్రతాప్, భజన ప్రసాద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు











## అమ్మవారిని దర్శించుకున్న భద్రాచలం తాసిల్దార్

**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపాడు మండలం సారపాక బసప్ప క్యాంపు నందు మూడో రోజు అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు

# గబ్బు.. జబ్బు..!

- వీధుల్లో "శుభ్రత" ఏది?
- వ్యాధుల సీజన్ మొదలైన అధికార యంత్రాంగంలో చలనం ఉండదా?
- మురుగునీరు నిలువ.. దుర్వాసన వెల్లువ
- ఇలా ఉంటే ఎట్లా ఉండేదంటూ ప్రజల ఆగ్రహం








**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** గబ్బు పోదు.. జబ్బు తగ్గదు ఉన్నట్లుగా.. వాతావరణం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని పలు వార్డుల్లో నెలకొందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటు కార్పొరేషన్ వార్డుల్లో అటు సింగరేణి కార్మిక వాడల్లో చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఈ చెత్తకుప్పలతో పాటుగా మురుగునీరు కూడా నిల్వ ఉండడంతో దోమలు విజృంభించడంతో ప్రజలు కలవర పడుతున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న పారిశుధ్యం వల్ల చిన్నపిల్లల నుండి పెద్దల వరకు విష జ్వరాలు సోకడంతో పాటు డస్ట్ ఎలర్జీ వ్యాధుల సోకి అవి సకాలంలో తగ్గకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇంటి పన్నులు వసూలు చేయడంలో కార్పొరేషన్ అధికారులు చూపిస్తున్న శ్రద్ధ పారిశుధ్యం మెరుగుపరిచే విషయంలో ఎందుకు చూపించడం లేదని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని దుస్థితి ఇలా ఉంటే మరి ఏజెన్సీ ప్రాంతంలో ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెంచుతున్నారు. కొత్తగూడెం పట్టణ పట్టణంలోని రైటర్ బస్తి, మేదర బస్తి, మధుర బస్తి, హనుమాన్ బస్తి, గాజుల రాజం బస్తి, రామటాకీస్ ఏరియా, సింగరేణి ప్రధాన ఆస్పత్రి ప్రాంతం, పోస్ట్ ఆఫీస్ సెంటర్, బస్టాండ్ చౌరస్తా, మండల కేంద్రంలోని చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి సుజాతనగర్ ప్రాంతాలలో కూడా పారిశుధ్యం అధ్వానంగా ఉందని పలువురు ఆరోపించడం గమనార్హం. కొత్తగూడెం పట్టణంలోని పలు ప్రాంతాలలో చెత్తకుప్పలు మురుగునీరు పేరుకుపోయి ఉండడం వల్ల దుర్వాసనతో ప్రజలు సతమతం అవుతున్నారని మాజీ కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చెత్త కుప్పలు పేరుకు పోతే ఎప్పటికప్పుడు వాటిని శుభ్రం చేయించాల్సిన బాధ్యత కార్పొరేషన్ పారిశుద్ధ్య విభాగంపై ఉందని అన్నారు. అడపా తడపా కురుస్తున్న వర్షాల వల్ల వైరల్ జనాలతో ఇప్పటికే అనేకమంది ఇబ్బంది పడుతున్నారని వార్డులో ఉన్న చెత్త నుండి వెలువడుతున్న గబ్బుతో మరింత జబ్బున పడాల్సి వస్తుందని అసహనం వ్యక్తం చేశారు. వ్యాధుల సీజన్ ను దృష్టిలో పెట్టుకొని ఏ రోజుకు ఆరోజు వార్డుల్లో పేరుకుపోయిన చెత్తను ఎత్తివేయించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని లేకుంటే మరికొందరు వ్యాధులతో ఇబ్బంది పడుతూ ములుగుతూ ఉండాల్సి వచ్చే అవకాశం ఉంటుందని మాజీ కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి అన్నారు.

# బోర్ మోటార్ రిపేర్ చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేత



**కారేపల్లి, మహా:** చీమలపాడు కేంద్రంలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ ప్రాంగణంలోని బోర్ మోటార్ రిపేరు కారణంగా గత కొద్ది రోజులుగా నీటి సమస్య ఏర్పడిందని,పాడైన బోరు మోటార్ ను రిపేరు చేయాలని కోరుతూ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంహెచ్ఎల్పి) డాక్టర్ సి హెచ్ కళ్యాణి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఆరోగ్య మందిర్ లో రోజంతా వైద్య సేవలు అందిస్తున్న సిబ్బంది అందరూ మహిళలే కావడంతో నీటి సరఫరా లేక ఇబ్బందిగా ఉందని వారు ఫిర్యాదులో తెలిపారు.స్థానిక పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన సమస్యకు పరిష్కారం దొరకని కారణంగా,సమస్యను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు.డాక్టర్ కళ్యాణి వెంట వైద్య సిబ్బంది యం నాగమణి,బి ఉషారాణి, ఈశ్వరమ్మ,సుశీల,మున్ని, విజయలక్ష్మి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ జయంతి ఉత్సవాలకు కన్వీనర్‌గా తమ్మారపు బ్రహ్మ



**బోనకల్లు, మహా సెప్టెంబర్ 24:** ఐలమ్మ 130వ జయంతి ఉత్సవాలకు ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన తమ్మారపు బ్రహ్మయ్యను కన్వీనర్ గా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేస్తూ బుధవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈనెల 26వ తేదీన హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరుగు చాకలి ఐలమ్మ జయంతి మహోత్సవ కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి కన్వీనర్ హోదాలో తమ్మారపు బ్రహ్మయ్య కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, బిసి సంక్షేమ కేక మంత్రి పొన్నం ప్రభాకర్,షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున రజకులు హాజరుకానున్నారు. ఐలమ్మ జయంతి ఉత్సవాల నిర్వహణ కార్యక్రమంలో కన్వీనర్ గా నాకు అవకాశం కల్పించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు, మధిర నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులకు ఉమ్మినేని బాబు కళ్యాణపు నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.



# అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబురాలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 24 మహా:** మండలంలోని వివిధ గ్రామాలలో బతుకమ్మ సంబురాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం పైనంపల్లి లో స్ఫూర్తి యూత్ ఆధ్వర్యంలో సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఆటా, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, రామయ్య, వంశి, సుమంత్, పవన్, వీరబాబు, హనీఫ్, ఫయాజ్, షేక్ సమీర్, సల్మాన్, రాఖీ తదితరులు పాల్గొన్నారు.




# బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే

**బోనకల్ మహా:** ప్రిన్సిపల్ మరియు ఎన్ ఎస్ ఎస్ చైర్మన్ శ్రీమతి నళిని శ్రీ మాట్లాడుతూ జాతీయ సేవా పథకం మహాత్మా గాంధీ జన్మదినం ( 1869) 100 సంవత్సరాల తర్వాత అనగా 1969 సెప్టెంబర్ 24వ తేదీన అప్పటి కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ వి కే ఆర్ వి రావు , 37 విశ్వవిద్యాలయాల్లో 40000 వేల విద్యార్థులతో ప్రారంభించడం జరిగింది.ఎన్ఎస్ఎస్ యొక్క సైద్ధాంతిక ధోరణి గాంధీ ఆదర్శాల నుండి ప్రేరణ పొందింది . జాతీయ సమైక్యతను మరియు సామాజిక సామరస్యాన్ని అభ్యసించడం . శ్రమ విలువ తెలుస్తుంది. నాయకత్వ లక్షణాలను మరియు ప్రజాస్వామ్య వైఖరిని పొందడానికి ఎన్ఎస్ఎస్ దోహదపడుతుంది అని వివరించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతిరావు మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం లో ఎన్ఎస్ఎస్ పాత్ర జాతీయ సేవా పథకం యొక్క ప్రధాన లక్ష్యం సామాజిక సేవ ద్వారా వ్యక్తిగత వికాసం విద్యార్థులలో సామాజిక , సంక్షేమ ఆలోచనలను పెంపొందించడం మరియు ఎటువంటి పక్షపాతం లేకుండా సమాజాన సేవ అందించడం ఈ కార్యక్రమం ఉద్దేశం. ఎన్ఎస్ఎస్ యొక్క నినాదం నాకోసంకాదులినీకోసం. సామాజిక జీవనం మరియు బాధ్యతలను పంచుకోవడానికి అవసరమైన సామర్థ్యాన్ని పెంపొందించడానికి అత్యవసర పరిస్థితులు మరియు పకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు ఉపయోగపడుతుంది. తమ జీవితంలో వచ్చే సమస్యలను ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు కలిగి ఉంటారు. గ్రామంలోని పరిసరాల పరిశుభ్రత, మూఢనమ్మకాల పైన అవగాహ సదస్సుల లో పాల్గొనడం ద్వారా సమాజ అభివృద్ధికి ఎన్ఎస్ఎస్ విద్యార్థులు దోదపడతారని తెలియజేశారు. అధ్యాపకులు జోనాతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేందర్, ప్రియ కుమార్ రెడ్డి, ఏ యు యం కృష్ణ,శాంతి ప్రియ, యు డి సీ మదర్, జస్వంత్, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికులను దగా చేసిన ప్రభుత్వం

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం ప్రకటించిన లాభాల వాటాలో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులను దగా చేసిందని కేవలం 500 రూపాయలు పెంచి చేతులు దులుపుకుందని కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదల ప్రస్తావన చేయలేదని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘాల జేఏసీ నాయకులు మల్లెల రామనాథం, భూక్య రమేష్ విమర్శించారు. బుధవారం సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పని ప్రాంతాల వద్ద జేఏసీ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లాభాల బోనస్ లో 20 వేలు ఇచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని దశల వారి ఆందోళన పోరాటాల్లో భాగంగా 26వ తేదీన కొత్తగూడెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద భారీ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎం ప్రకటన కోసం ఎంతో ఆశతో ఎదురుచూసిన కాంట్రాక్టు కార్మికులకు నిరాశే ఎదురైందన్నారు. బోనస్ చట్టం ప్రకారం చూసిన లాభాల్లో ఉన్న కంపెనీలు కాంట్రాక్ట్ కార్మికులకు 20 శాతం వరకు బోనస్ చెల్లించాలన్నారు. అలా చెల్లించినాకూడా ప్రతి కాంట్రాక్ట్ వర్కర్ కి 20 వేల



రూపాయలు లాభాల వాటా వస్తుందనీ అన్నారు. గతంలో అనేకమార్లు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై బాధలపై సానుభూతి పలుకులు పలికిన ఇందన శాఖ మంత్రి విక్రమార్క గానీ, జీతాలు పెంచుతామని హామీలు ఇచ్చి గెలిచిన కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు గానీ ముఖ్యమంత్రి పక్కనే కూర్చొని ఒక్క మాట కూడా మాట్లాడకుండా బెల్లం కొట్టిన రాయిలా ఉండిపోయారనీ విమర్శించారు. కాంట్రాక్టు కార్మికులలో ఏమి చేసిన మేమే చేయాలంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్న గుర్తింపు ప్రాతినిద్య సంఘాల నాయకులు కూడా ఒక్క మాట కూడా మాట్లాడకుండా తలకాయలు ఊపుకుంటూ వచ్చారనీ ఎద్దేవ చేశారు. సింగరేణి యాజమాన్యం దగ్గర నుండి కోట్ల రూపాయల దండుకుంటున్న ఎమ్మెల్యేలు తమ డబ్బుల కోసం కాంట్రాక్టు కార్మికుల ప్రయోజనాలను తాకట్టు పెట్టారనీ అన్నారు. ఇది 36వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను మరోసారి మోసం చేయడం తప్ప మరొకటి కాదన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల యొక్క శ్రమతో రక్తంతో 6395 కోట్ల రూపాయలు లాభాలు అర్జించిన సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఆ కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించడానికి చేతులు రాకపోవడం దుర్మార్గమన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**టేకులపల్లి - మహా :** జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు టేకులపల్లి బోడు ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచించారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటీపీ వివరాలు చెప్పవద్దన్నారు. ఆశచూపిస్తే వాటికి ఆకర్షితులు కావొద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలను డీపీలుగా పెట్టుకోవద్దన్నారు.పోలీసులను ఫోన్ చేసాం మీ ఖాతా నెంబరు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుంది పోలీస్ శాఖ పరంగా మీకు సహాయం చేస్తామని తెలిపిన అటువంటి వాటిని నమ్మవద్దని మీకు అందుబాటులో ఉన్న బ్యాంకు వెళ్లాలని తెలిపారు.పోలీస్ శాఖకు బ్యాంకు ఖాతాల వివరాలు అవసరం లేదని తెలిపారు. మీకు పదేపదే ఫోన్ చేసి విసిగిస్తే మీ అందుబాటులో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేయాలని తెలిపారు.మొబైల్ ఫోన్లకు అన్నోన్ నెంబర్ల నుంచి ఫోన్ చేసి బ్యాంకు లోన్లు ఇస్తామని నమ్మించడానికి చూసి మన దగ్గర అమౌంట్ లాక్కుంటారని, అటువంటి వాటిని ఎవరూ నమ్మొద్దని తెలిపారు.ప్రతిదీ కూడా సెల్ ఫోన్ తోనే లింక్ ఉండడంతో మన సెల్ ఫోన్ నెంబర్ కూడా మన బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షన్, పౌరసరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్ ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందని అన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు ఆయన తెలిపారు. యువత ఇష్టానుసారంగా గుట్కా, పాన్ మసాలాకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు. గుట్కాల వల్ల నోటి క్యాన్సరు, పేరు క్యాన్సర్లు వచ్చి చాలామంది దుర్మరణం అయిన సంఘటన చాలా ఉన్నాయి. యువత మంచి అలవాట్లకు బానిసలు కావాలి కానీ, మహమ్మారి గుట్కా పాన్ మసాలాకు అలవాట్లు అయి కుటుంబానికి దూరం



కావద్దని వారు తెలిపారు. ఇప్పుడు కొత్తగా పాన్ మసాలాలలో గంజాయి, కోకైన్, ప్రభుత్వాన్ని నిషేధిత మత్తు పదార్థాలు గుట్కా పాన్ మసాలాల్లో కలిసి వస్తున్నాయి. వీటిపై యువత చాలా అవగాహన కలిగి ఉండాలని వారు తెలిపారు. మీ ఊరిలో ఒక నలుగురు బాగుపడి ఆ నలుగురు ఇంకో నలుగురిని బాగు చేసి అలా ఊరు మొత్తాన్ని బాగు చేసుకోవాలని తెలిపారు. గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకుపోతుందని బోడు ఎస్సై పి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.